9న పోస్టల్‌కార్యాలయం వద్ద నిరసన

రైతు సంఘాల సమన్వయ కమిటీ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈనెల 9న జిల్లా తపాలా ప్రధాన కార్యాలయం ఎదుట జరిగే నిరసన కార్యక్రమంలో రైతులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఎపి రైతు సంఘాల సమన్వయ కమిటీ సభ్యులు బి.రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు భారీ ఎత్తున నిధులు తగ్గించారని తెలిపారు. ఒకవైపు దేశవ్యాప్తంగా రైతులు, రైతు సంఘాలు మద్దతు ధరలకు చట్టబద్దత కల్పించాలని, రైతులు పండించిన అన్ని పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరతుండగా, దానికి పూర్తి భిన్నంగా కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)కి కేవలం రూ లక్ష రూపాయలు మాత్రమే కేటాయించిందని తెలిపారు. రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల ప్రభుత్వంగా రుజువు చేసుకుందని తెలిపారు.

సర్వశిక్ష ఎపిసి సరెండర్

- డిఇఒకు బాధ్యతలు అప్పగింత
- ప్రజాశక్తి కథనానికి స్పందించిన కలెక్టర్

ప్రజాశక్తి 5 విజయనగరం
సోమవారం 6 ఫిబ్రవరి 2023
వైసిపి ఏజెంట్‌లా ఎపిసి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న వివి స్వామినాయుడును బాధ్యతలు నుంచి తప్పించి మాతృ శాఖకు పంపిస్తూ జిల్లా కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 6న ఆదివారం ఎపిసి స్వామినాయుడు కెజిబివి ప్రత్యేకాధికారులు, టీచర్లతో జెడ్‌పి సమావేశ మందిరంలో వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థితో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా అధికారై ఉండి రాజకీయ పార్టీ సమావేశానికి రావాలని లిఖిత పూర్వక ఆదేశాలు ఇవ్వడం పట్ల పెద్దఎత్తున జిల్లాలో చర్చ జరిగింది. దీన్ని టీచర్లంతా తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో ప్రజాశక్తిలో 'వైసిపి ఏజెంట్‌లా ఎపిసి' అంటూ కథనం ప్రచురితమైంది. మరోవైపు పలు ప్రజాసంఘాలు, సిఐటియు, సిపిఎం నాయకులు ఎపిసిని విధుల నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రెండు నెలల క్రితం కూడా ఎపిసి వ్యవహారం, ఆయన విధుల నిర్వహణపై ప్రజాశక్తిలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. తాజా ఘటనతో ఎపిసి వ్యవహారంపై జిల్లా కలెక్టర్ అరా తీశారు. మరోవైపు నాలుగు రోజులు పాటు సెలవు పెట్టిన ఎపిసి స్వామినాయుడు తన పైఅధికారి డిఇఒకు కూడా చెప్పకుండా సెలవుపై వెళ్లిపోయారు. ఇప్పటికే ఎపిసి వ్యవహార శైలిపై ఉద్యోగులు నుంచి వ్యతిరేకత రావడం, ఆయనపై పలు ఫిర్యాదులు కూడా వెళ్లడంతో విద్యాశాఖ మంత్రి బొత్స సీరియస్ అయినట్లు తెలిసింది. ఈనేపథ్యంలో కలెక్టర్ ఎపిసిని బాధ్యతలు నుంచి తప్పించి మాతృ శాఖకు పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డిఇఒ లింగేశ్వర రెడ్డికి ఎపిసిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

ఎపిసిని సస్పెండ్ చేయాలి : సిపిఎం

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని

అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి వత్తాసు పలుకుతున్న సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ స్వామినాయుడును విధుల నుంచి సస్పెండ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎల్‌బిజి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం సెలవు రోజున అధికార వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా కెజిబివి ఉద్యోగులతో ఎపిసి సమావేశం నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి ఇటువంటి చర్యలకు పాల్పడడం సరికాదన్నారు. అధికార పార్టీ మీద అభిమానం ఉంటే ఉద్యోగానికి రాజీనామా చేసి పని చేసుకోవాలన్నారు. ప్రభుత్వం కూడా ఇటువంటి విధానాలు మాను కోవాలన్నారు. ఎమ్మెల్సీ ఓట్లు నమోదులో కూడా అక్రమాలు జరిగాయని, చదువు లేని వారిని ఓటర్లుగా చేర్పించారని అన్నారు. ఇప్పటికే బోగస్ ఓట్లుపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ఎపిసిపై ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు పాల్గొన్నారు.

మెటీరియల్ కాంపొనెంట్ బకాయి రూ.70కోట్లు

- వెక్కిరిస్తున్న భవన నిర్మాణాలు
- నిలిచిపోయిన రహదారి, ప్రహరీ నిర్మాణ పనులు


వేపాడ మండలం ఆతవలో మధ్యలో నిలిచిపోయిన సచివాలయ నిర్మాణం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

జిల్లాలో మెటీరియల్ కాంపొనెంట్ పనుల బకాయి పేరుకుపోయింది. సుమారు రూ.70కోట్ల మేర బకాయి ఉండడంతో ఆ పనులు చేపట్టిన సర్పంచులు, ఎంపిటిసి తదితర ప్రజాప్రతినిధులు, ఇతర కాంట్రాక్టర్లు ఆర్థిక ఇబ్బందులతో విలవిలలాడు తున్నారు. గడిచిన డిసెంబర్ 25 నాటికి జిల్లా వ్యాప్తంగా 1.45లక్షల పనిదినాలు కల్పించారు. ఇందుకుగాను సుమారు రూ.291.12కోట్ల మేర వేతనం కూలీలకు అందింది. దీనిపై 60శాతం మేర మెటీరియల్ కాంపొనెంట్ నిధులు జనరేట్ కావాల్సివుంటుంది. ఈలెక్కన రూ.222కోట్ల విలుగల పనులు చేపట్టేందుకు అవకాశం ఉంది. కానీ, ఇప్పటి వరకు సచివాలయాలు, ఆర్‌బికెలు, బల్క్‌మిల్క్‌సెంటర్లు, వెల్‌నెస్ సెంటర్లు తదితర భవన నిర్మాణాలకు కేవలం రూ.94.20కోట్ల మేర మాత్రమే వినియోగించారు. మరోవైపు పాత బకాయిలు చెల్లించకపోవడంతో సంబంధిత కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ప్రాధాన్యత పనులుగా భావిస్తున్న భవన నిర్మాణాలకు సంబంధించి రూ.29కోట్లు, ప్రాధాన్యతేతర పనులుగా భావిస్తున్న సిసి, బిటి రోడ్లు, శ్మశానాల అభివృద్ధి, ప్రహరీల నిర్మాణాలకు సంబంధించి రూ.41కోట్ల బకాయి ఉంది. దీంతో, మిగిలిన పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. ఫలితంగా చాలా వరకు భవన నిర్మాణాలు అర్థాంతరంగా నిలిచిపోయాయి. మొండిగోడలతో వెక్కిరిస్తున్నాయి. పెండింగ్ బిల్లులకు సంబంధించి దాదాపు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలోని పనులకూ బాధితులు ఉన్నారు. దీన్ని బయటకు చెప్పుకోలేని ప్రభుత్వం సిసి, బిటి రోడ్లు, శ్మశానాల అభివృద్ధి, ప్రహరీల నిర్మాణం వంటివాటిని ప్రాధాన్యతేతర అంశంగా పరిగణిస్తూ ఈ నిర్మాణాలకు చివరి మూడు నెలలు వరకు అనుమతులు ఇవ్వడం లేదు. ఈ ఏడాదైతే ఇప్పటికీ వీటికి సంబంధించి అనుమతులు ఇవ్వలేదు. బకాయిలు చెల్లించకపోతే ఆర్థికంగా కుదేలవుతా మంటూ ఇప్పటికే పలు సమావేశాల్లో మంత్రి బొత్స, రాష్ట్ర పార్టీ బాధ్యుల సమక్షంలో సర్పంచు లు, ఎంపిటిసి, జెడ్‌పిటిసి, ఎంపిపి వంటి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు గోడు వినిపించారు. అయినా ప్రభుత్వానికిగానీ, పార్టీకిగానీ పట్టకపోవడంతో పార్టీ, ప్రభుత్వ తీరుపై వైసిపి నాయకులు సైతం లోలోపల రగిలిపోతున్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ సూర్యకుమారి

పనుల్లో వేగం పెంచండి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరం

నాబార్డు ఆధ్వర్యంలో ఆర్‌ఐడిఎఫ్ కింద జిల్లాలో రూ.1132 కోట్లతో గ్రామీణ రహదారులు, పాఠశాలల అభివృద్ధి, ఆసుపత్రులకు సంబంధించి 428 ప్రాజెక్టులను చేపట్టినట్లు కలెక్టర్ సూర్య కుమారి తెలిపారు. ఈ పనుల వేగాన్ని పెంచి ప్రాజెక్టులన్నీ త్వరలో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో నాబార్డ్ డిడి నాగార్జున తో కలసి అధికారులతో ప్రాజెక్ట్ వారీగా జరిగిన పనులు, ఖర్చయిన నిధులు, పెండింగ్ ఉన్న పనులను కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో 19శాఖలకు సంబంధించిన 428 ప్రాజెక్టను మంజూరు చేయగా ఇంతవరకు 35 ప్రాజెక్టులు పూర్తయ్యాయని, 19 ప్రాజెక్టులు పూర్తయిన నివేదికలు అందించాల్సి ఉందని తెలిపారు. ఇంకా ప్రారంభం కాని 10 ప్రాజెక్టులను ప్రారంభించాలని, ఆదేశించారు. నాబార్డ్ డిడి నాగార్జున మాట్లాడుతూ ఆర్‌ఐడిఎఫ్ 3 ఏళ్లలో శత శాతం నిధులు బట్వాడా జరగాలని తెలిపారు. ఆలస్యం అయితే ప్రాజెక్ట్ వ్యయం పెరిగే అవకాశం ఉందని అన్నారు. సమావేశంలో విద్యా శాఖ, వైద్య శాఖలకు చెందిన ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సహేళి గ్రూపుల ద్వారా సామాజిక చైతన్యం

జిల్లాలో నూతనంగా అందుబాటులోకి తీసుకొచ్చిన సహేళి గ్రూపుల ద్వారా కొత్తగా పెళ్లయిన జంటల్లో సామాజిక చైతన్యం తీసుకురావాలని కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. గత నాలుగు నెలల్లో జిల్లాలో సంభవించిన మాతాశిశు మరణాలపై కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ సూర్యకుమారి మంగళవారం డెత్ ఆడిట్ రివ్యూ నిర్వహించారు. మరణాలకు గల కారణాలను ఆయా వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణుల ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. రవాణా సదుపాయాలు లేని గ్రామాల్లో ఉండే సిబ్బంది ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ లో భాగంగా ఉత్తమ సేవలందించిన వైద్యులకు కలెక్టర్ సూర్యకుమారి అవార్డులను ప్రదానం చేశారు. సమావేశంలో డిఎంహెచ్ఒ ఎస్‌వి రమణ కుమారి, డిసిహెచ్ఎస్ డాక్టర్ గౌరీశంకర్, తదితరులు పాల్గొన్నారు.

బిసి బాలికల వసతిగృహంలో కలుషిత ఆహారం తిని

24 మంది విద్యార్థినులకు అస్వస్థత

విద్యార్థులను పరామర్శించిన డిఎంహెచ్ఒ, డిఇఒ

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

ప్రజాశక్తి-కొత్తవలస

కొత్తవలస మండల కేంద్రంలోని బిసి బాలికల వసతిగృహంలో కలుషిత ఆహారం తినడంతో 24 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వసతిగృహంలో సోమవారం వండిన ఆహారాన్ని వార్డెన్ మంగళవారం ఉదయం పులిహోరం చేసి విద్యార్థినులకు పెట్టారు. ఉదయం పులిహోర తిన్న తరువాత విద్యార్థులంతా పాఠశాలకు బయలు దేరారు. ఈ నేపథ్యంలో మార్గం మధ్యలో కొందరు, పాఠశాలకు వెళ్లిన వెంటనే మరికొందరు వాంతులు, కడుపునొప్పితో బాధపడి 24 మంది అస్వస్థతకు గురయ్యారు. వెంటనే పాఠశాల సిబ్బంది వీరిని పిహెచ్‌సికి తరలించారు. అక్కడ 13మంది విద్యార్థినులు కోలుకొని హాస్టల్‌కు వెళ్లిపోగా, 11 మందిని మెరుగైన వైద్యం కోసం ఎస్.కోట సిహెచ్‌సికి తరలించారు. వీరిలో ఎస్.అంజలి, బి.రేవతి, జి.యశస్విని, వై.రూప, కె.జ్యోతి, బి.ఆశారాణి, పి.సుందరి, బి.తేజ, టి.దేవి, నందిని, టి.సత్యశ్రీ , జె.భార్గవి, ఆర్ భవ్య ఉన్నారు. వీరంతా కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న డిఎంహెచ్ఒ ఎస్‌వి రమణకుమారి, బిసి సంక్షేమశాఖ అధికారి యశోధనరావు వసతిగృహానికి చేరుకొని విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్‌కు సూచించారు. డిఇఒ లింగేశ్వరరెడ్డి పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుల తోను, విద్యార్థినుల తోను మాట్లాడి పరిస్థితిపై ఆరా తీశారు. హాస్టల్ వార్డెన్ బాధ్యతా రాహిత్యం వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు.

హాస్టల్‌లో విద్యార్థినులతో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ రమణకుమారి

విద్యార్థులకు పలువురు పరామర్శ

స్థానిక ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, పిఎసిఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, ఎంపిడిఒ వై.పద్మజ, తహశీల్దార్ ప్రసాదరావు, సిపిఎం నాయకులు గాడి అప్పారావు, మద్దిల రమణ ఆస్పత్రికి చేరుకొని విద్యార్థులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

వార్డెన్‌ను సస్పెండ్ చెయ్యాలి : ఎస్ఎఫ్ఐ

కలుషిత ఆహారం పెట్టి విద్యార్థులకు అస్వస్థతకు కారణమైన వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.హర్ష, మండల కార్యదర్శి వి.నాయుడు డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను వారు పరామర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో వార్డెన్ లోపం ఉందన్నారు. ముందు రోజు వండిన అన్నాన్ని మరుసటిరోజు పెట్టడం వల్లే అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. హాస్టళ్లలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కూడా కల్పించడంలో కూడా అధికారుల లోపం ఉందన్నారు. హాస్టల్ మధ్యలో ఉన్న బావిలోనీరు కలుషితం కావడంతో తరచూ విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థులకు మెరుగైన ఆరోగ్యం అందించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విజయనగరం టౌన్ : నగరంలోని 1వ డివిజన్లో చేపడుతున్న అభివద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శంకుస్థాపన చేశారు. పూల్ బాగ్ సచివాలయం పరిధి లక్ష్మీ గణపతి కాలనీలో రూ.5లక్షలతో రహదారి, కాలువల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మేయరు విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నగరంలో అభివృద్ధి కార్యక్రమాలకు కోలగట్ల కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సి వద్ద ధర్నా చేస్తున్న ఆశావర్కర్లు

ఆశావర్కర్ల ధర్నా

విజయనగరం టౌన్ : ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం రాకోడి పిహెచ్‌సి వద్ద సిఐటియు ఆధ్వర్యాన ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షులు ఎ. జగన్మోహన్‌రావు, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మార్చిలో చలో విజయవాడ, ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తునామని తెలిపారు.

ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

నెలరోజులపాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమం

కలెక్టర్ ఎ.సూర్యకుమారి

ప్రజాశక్తి-విజయనగరం

ప్రతి పదేళ్లకు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ తమ ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాలని కలెక్టర్ ఎ.సూర్యకుమారి కోరారు. ఆధార్‌లో నమోదు చేసిన వివరాల్లో ఎటువంటి మార్పులు చోటుచేసుకోనప్పటికీ, పదేళ్లకోసారి అప్‌డేట్ చేసుకోవడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. దీనికోసం నెలరోజులపాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి ఆధార్ మోనటరింగ్ కమిటీ తొలి సమావేశం మంగళవారం కలెక్టరేట్‌లో జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ, ఐదేళ్ల నుంచి ఏడేళ్ల మధ్య పిల్లలకు ఉచితంగా ఆధార్ అప్‌డేట్ చేస్తామన్నారు. ఏడేళ్లు దాటినవారికి ఆధార్ అప్‌డేట్ చేయకపోతే రూ.100 జరిమానాతో అప్‌డేట్ చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. ఆధార్ అప్‌డేట్ కోసం జిల్లా వ్యాప్తంగా 125 సచివాలయాలను ఎంపిక చేశామన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసిన ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో మూడు రోజులపాటు ఆధార్ అప్‌డేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని విద్యార్థులంతా వినియోగించుకోవాలని సూచించారు. 0 నుంచి 5 ఏళ్లలోపు పిల్లల వివరాలను తప్పనిసరిగా సచివాలయాల్లో నమోదు చేయించుకోవాలని చెప్పారు. ఆధార్ అప్‌డేషన్ ఆన్‌లైన్ తోపాటు ఆఫ్ లైన్ ద్వారా కూడా చేసుకోవచ్చని చెప్పారు. మార్పులు చేయాల్సిన వారు ప్రభుత్వం నిర్ణయించిన సంబంధిత పత్రాలను సమర్పించి, తమ ఆధార్లో మార్పులు చేర్పులు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. యుఐడిఎఐ మేనేజర్ జి.గిరిధర్ మాట్లాడుతూ, ఆధార్ అప్‌డేట్ చేసుకొనే విధానాన్ని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. పుట్టిన తేదీ మార్పు కోసం తప్పనిసరిగా పుట్టిన తేదీ ధ్రువపత్రాన్ని సమర్పించాలని, దానికి బదులు కమ్యూనిటీ సర్టిఫికేట్ చెల్లదని స్పష్టం చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డిఆర్ఒ ఎం.గణపతిరావు, సిపిఒ పి.మురళి, సచివాలయాల సమన్వయకర్త అశోక్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ కరాటే తప్పనిసరి : ఎంపిపి

ప్రజాశక్తి- లక్కవరపుకోట

ఆత్మ రక్షణకు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలని ఎంపిపి గేదెల శ్రీనివాసరావు అన్నారు. విక్టరీ షటో కాన్ కరాటే అసోసియేషన్ ఇండియా ఫౌండర్ ఆర్.మల్లికార్జునగౌడ్ అధ్యక్షతన ఆ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో స్థానిక శాంభవి లేఅవుట్‌లో మంగళవారం కరాటే బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామినేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి మాట్లాడుతూ కరాటే క్రీడ అనేది మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ముఖ్య అతిథిగా రావలసిన ప్రముఖ సినీ నటులు సుమన్ తల్వార్ అనివార్య కారణాల వలన రాకపోవడంతో చరవాణిలో ప్రసంగించారు. వచ్చే ఏడాది తప్పకుండా ఈ ప్రాంతానికి వస్తానని మాట ఇచ్చారు. ఎస్.కోట సిఐ ఎస్.సింహాద్రినాయుడు మాట్లాడుతూ మైనర్ బాలికలపై లైంగిక అత్యాచారాలు జరుగుతున్న తరుణంలో ప్రతి బాలిక నేడు కరాటేను తప్పనిసరిగా నేర్చుకోవాలని చెప్పారు. కరాటే నుండి పొందే సర్టిఫికెట్ స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు వచ్చేందుకు ఉపయోగపడతాయన్నారు. అనంతరం ప్రజాశక్తి శ్రీకాకుళం ఎడిషన్ మేనేజర్ పి. కామినాయుడు (గణేష్) మాట్లాడుతూ శారీరక ధృడత్వం కోసం విద్యార్థులు ఏదో ఒక క్రీడల్లో నైపుణ్య పొందాలన్నారు. లక్కవరపుకోట ప్రాంతంలో ఇటువంటి క్రీడా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో విక్టరీ షటోకాన్ కరాటే అసోసియేషన్ ఇండియా ప్రధాన కార్యదర్శి యు. శ్రీనివాస్, ఈవెంట్ ఆర్గనైజర్ టి.సాయికుమార్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.ప్రసాదగౌడ్, తహశీల్దార్ టి.రామకృష్ణ, ఎంపిడిఒ కె.రూపేష్ , లైబ్రేరియన్ డి.శ్రీధర్ , టిడిపి నాయకులు గొంప కృష్ణ , మాజీ సర్పంచ్ రాజు , మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ ఖాసిం, కరాటే కోచ్ లు తులసి, విజయలక్ష్మి, లోషిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎపి మోడల్ స్కూలు ఇంటర్ విద్యార్థినుల నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.

విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేస్తున్న సిఐ సింహాద్రినాయుడు , ఎంపిపి శ్రీనివాసరావు

'సీతం'లో కేంద్ర బడ్జెట్ పై సమీక్ష

ప్రజాశక్తి- విజయనగరం

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం కేంద్ర బడ్జెట్ పై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హైదరాబాద్‌కు చెందిన ఆర్థిక నిపుణులు లంక దినకర్, ఆడిటర్ డి.బాలాజీ, బాలాజీ పాలిటెక్నిక్ కాలేజీ డైరెక్టర్ రెడ్డి పావని, కుసుమంచి రెడీమేడ్స్ వ్యవస్థాపకులు సుబ్బారావు పాల్గొని బడ్జెట్‌పై చర్చించారు. ఈ సమావేలో మేనేజ్మెంట్ స్టడీస్ విభాగాధిపతి డాక్టర్ యస్. వరూధిని, అధ్యాపకులు, బిబిఎ, ఎంబిఎ విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం

ప్రజాశక్తి - భోగాపురం

బాల్య వివాహాల వల్ల మాతా, శిశుమరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని వాటిని అరికడదామని సామాజిక, పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ జిల్లా సమన్వయాధికారి బి.రామకృష్ణ అన్నారు. పోలిపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో మంగళవారం బాల్యవివాహాలు వల్ల కలిగే అనర్ధాలు, రక్తహీనత, పౌష్టికాహారం, జంక్‌పుడ్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. అత్యధికంగా బాల్య వివాహాలు జరుగుతున్న దేశాలలో భారత్ మూడో స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి, లక్ష్యాలు చేరుకోవాలంటే బాల్య వివాహాలు జీరో స్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎ బి.ఇందిరాదేవి, ఉపాధ్యాయులు, ఎఎన్ఎం లక్ష్మి, మహిళా సంరక్షణ కార్యదర్శి స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

విమానాశ్రయ బాధితుల ఆందోళన

- తమకు న్యాయం చేసి గ్రామాలను ఖాళీ చేయించాలని ఆందోళన
- 3 రోజుల్లో ఖాళీ చేయకపోతే చర్యలు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-భోగాపురం

విమానాశ్రయ నిర్వాసిత గ్రామమైన మరడపాలెంలో మంగళవారం బాధితులు ఆందోళన చేపట్టారు. గ్రామానికి చేరుకున్న ఆర్‌డిఒ సూర్య కళ, తహశీల్దార్ కోరాడ శ్రీనివాసరావును తమకు న్యాయం చేయాలని బాధితులు చుట్టుముట్టారు. తమకు పూర్తిస్థాయిలో న్యాయం చేయకుండా గ్రామాలను చేయిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బాధితులకు జనసేన నాయకులు లోకం మాధవి మద్దతుగా నిలిచారు. విమానాశ్రయం నిర్మాణంలో నిర్వాసితులుగా మారిన బాధితులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించిన తరువాతే గ్రామాలు ఖాళీ చేయించాలని, ఇస్తామన్న హామీలన్నీ నెరవేర్చాలని అంతవరకూ గ్రామాలు ఖాళీ చేయిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. 18 ఏళ్ల నిండిన వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని, నేటికి అమలు చేయలేదని బాధితులు అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్థానిక నాయకులతో అధికారులు చర్చలు జరిపినప్పటికీ ఫలితం లేకపోయింది. అందరూ పాఠశాల వద్దకు రావడంతో అప్పటికే పాఠశాల నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులను తీసుకొని సమీపంలో ఉన్న పశువుల ఆసుపత్రి వద్దకు వెళ్లాల్సి వచ్చింది. సుమారు నాలుగు గంటలపాటు ఆర్డీవో పాఠశాల నుంచి బయటికి రాకపోవడంతో పాఠశాల ముందే బాధితులు నిరసన తెలిపారు. సిఐ కె.విజయనాథ్, భోగాపురం, పూసపాటిరేగ, డెంకాడ, నెల్లిమర్ల ఎస్ఐలు కృష్ణమూర్తి, మహేష్, నారాయణరావు గ్రామానికి చేరుకొని బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యకళ మాట్లాడుతూ మూడు రోజుల్లో గ్రామాలను ఖాళీ చేయకపోతే చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఇప్పటికే లబ్ధిదారులకు ఇవ్వాల్సిన సొమ్ము చెల్లించామని, ఇంకా రానివారు ఉంటే తమ దృష్టికి తేవాలని, తక్షణమే గ్రామాలను ఖాళీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, విఆర్ఒలు, సర్పంచ్ కొండపు ఎల్లయ్యమ్మ , ఎంపీటీసీ కోరాడ తాతారావు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

వేపాడ : మండలంలోని బల్లంకి గ్రామంలో 11 మంది మహిళలకు విశాఖపట్టణానికి చెందిన లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డి. ఆనంద్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి చైర్మన్ వేచలపు వెంకట చిన్న రాము నాయుడు, ఎంపిటిసి గొంప తులసి, వైస్ సర్పంచ్ పల్లె ధనుంజయ, పంచాయతీ వార్డు మెంబర్ బొడ్డు శ్రీను, లైన్స్ క్లబ్‌ల సభ్యులు ఎన్‌వివిఎస్ మూర్తి, ఎంఎం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

వేపాడ : స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం ఎంపిపి దొగ్గ సత్యవంతుడు అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నామని ఎంపిడిఒ పట్నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి ప్రజాప్రతితులు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

గ్రామ సచివాలయం సిబ్బందితో సమావేశం

వేపాడ : మండలంలోని నల్లబెల్లి గ్రామంలో మంగళవారం గ్రామ సచివాలయ సిబ్బందితో మండల పంచాయతీ విస్తరణ అధికారి సిహెచ్ సూర్యనారాయణ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఇంటి పన్ను వసూలు, జెఎస్ఎస్‌పై అవగాహన, విధులు వివరాలు సిబ్బందికి వివరించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాలువ ఆక్రమణ పై కలెక్టరుకు ఫిర్యాదు

గుర్ల : మండలంలో గొర్లి పేట జగన్నాధపురం రెవెన్యూ పరిధిలో ఉన్న నీరు వెళ్లే కాలువు పై అక్రమ నిర్మాణం చేపడుతున్నారని బి. చంద్ర శేఖర్ కలెక్టరుకు మంగళవారం ఫిర్యాదు చేశారు. సర్వే నెంబర్1-2లో తనకు ఉన్న వ్యవసాయేతర భూమికి సంభందించిన ఉత్తర దిశగా ఉన్న కాలువు పై అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వం భూమిని కుడా మరికొంతమంది ఆక్రమించి ఉన్నారని ఫిర్యాదు చేశారు. విజయనగరం పాలకొండ ఆర్ అండ్ బి రోడ్, గూడెం జంక్షన్ వద్ద ఈ అక్రమ నిర్మాణం చేపట్టడం వల్ల వర్షా కాలంలో నీరు రోడ్డుపై ప్రవహించే ప్రమాదం ఉందన్నారు. ఆక్రమణ దారులు పై చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు వెంకంపేటలో గడపగడపకు..

రేగిడి : మండలంలోని వెంకంపేట గ్రామంలో ఈనెల 8న మధ్యాహ్నం 3 గంటలకు 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్, వైస్ ఎంపిపి వావిలపల్లి జగన్ మోహన్ రావు తెలిపారు. ఈ మేరకు బూరాడ సచివాలయంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ రానున్నట్లు తెలిపారు. మండల స్థాయి, సచివాలయ స్థాయి ఉద్యోగులు పూర్తి సమాచారంతో రావాలన్నారు.

రక్త నిల్వల కొరత నిజమే

గజపతినగరం : ప్రాంతీయ ఆసుపత్రిలో రక్త నిల్వలు కొరత అని మంగళవారం ప్రజాశక్తిలో వెలువడిన కథనానికి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు స్పందించారు. రక్త నిలవలు తక్కువగా ఉన్న మాట వాస్తవమే గాని అత్యవసర సమయాలలో జిల్లా కేంద్ర ఆషుపత్రి నుండి రక్తం తీసుకురావడం జరుగుతుందని అన్నారు. ఇకపై ముందు నుంచే అత్యవసరమైన రక్త నిల్వలుఉంచే ఏర్పాటు చేస్తామని చెప్పారు.

నవోదయలో ప్రవేశానికి ఈనెల 15 ఆఖరు

శృంగవరపుకోట : మండలంలోని కిల్తంపాలెం వద్ద గల జవహర్ నవోదయ విద్యాలయంలో 2023-24' విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశంలో 'ఎంపిక పరీక్షకు' ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవటానికి గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించారని విద్యాలయ ప్రిన్సిపాల్ వి.దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో జిల్లాలోని ప్రభుత్వ/ ప్రభుత్వ చేత గుర్తింపుపొందిన పాఠశాలలలో 5వ తరగతి చదువుతున్న అర్హతగల బాల బాలికలందరు నవోదయవిద్యాలయ సమితి వెబ్ సైట్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోనని బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రోడ్డు విస్తరణ పనులు వేగవంతం

వంగర : రాజాం పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని టిడిపి విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం బిసి సంఘం అధికార ప్రతినిధి మరిపి జగన్మోహన్రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ రాజాం పట్టణంలో పాలకొండ జంక్షన్ నుంచి జిఎంఆర్ఐటి గేట్ వరకు, చీపురుపల్లి రోడ్డులో గాయత్రి కాలనీ నుంచి బొబ్బిలి జంక్షన్ వరకు సుమారు రూ.20 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు చేపడతామంటూ అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారని అయితే రోజులు గడుస్తున్న పనులు మాత్రం ప్రారంభం కావడం లేదని ఆరోపించారు. ఈ మార్గంలో అడుగడుగునా గోతులు ఉండడంతో ప్రజలు, ప్రయాణికులు ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులు నానా పాట్లు పడుతున్నారని మండిపడ్డారు. వేలాదిమంది ప్రజలు రాకపోకలు చేసే ఈ రోడ్డుపై ఇప్పటికైనా తగిన చర్యలు తీకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

జాతీయస్థాయి క్రీడా పోటీలకు దుర్గాప్రసాద్

నెల్లిమర్ల : ఈ నెల 18, 19 తేదీల్లో కేరళ రాష్ట్రం ఎర్నాకులంలో సౌత్ జోన్ త్రో బాల్ సీనియర్స్ జాతీయ స్థాయి పోటీలకు దుర్గా ప్రసాద్ ఎంపికయ్యాడు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర త్రోబాల్ జట్ల ఎంపిక ప్రక్రియ ఈ నెల 4న విజయవాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో నెల్లిమర్ల చక్రా కళాశాలకు చెందిన దుర్గా ప్రసాద్ ప్రతిభ కనబరిచారు. దీంతో ఆయన జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని కళాశాల కరస్పాండెంట్/ ప్రిన్సిపాల్ రవికుమార్ తెలియజేశారు. విద్యార్థి ఎంపిక పట్ల కళాశాల అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

ఆధార్ స్పెషల్ డ్రైవ్ పరిశీలన

రేగిడి : మండలంలోని దేవుదళ కస్తూరిబా గాంధీ విద్యాలయంలో విద్యార్థుల ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ను ఎంపిడిఒ గన్నవరపు కాశీ విశ్వనాథ రావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల శతశాతం ఆధార్‌ను పూర్తి చేయాలని సూచించారు. నిబంధనలు మేరకే విద్యార్థుల ఆధార్, పుట్టిన ధృపత్రం ఆధార్‌కు నమోదు చేయాలని సూచించారు. అధిక రుసుం వసూళ్లు చేయరాదని తెలిపారు. మండలంలోని అన్ని సచివాలయాల్లో ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ను చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపిడిఒతో పాటు ఎస్ఒ రోహిణి, సంకిలి డిజిటల్ అసిస్టెంట్ హరి ఉన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

నెల్లిమర్ల : మండలంలోని సతివాడ ఈగల చెరువులోని జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపిడి జి. గిరిబాల మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు సక్రమంగా నిర్వహించాలన్నారు పనుల్లో అక్రమాలు జరగకుండా చూసుకోవాలన్నారు. పనులు జరిగినప్పుడు ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరు, జాబ్ కార్డులు పరిశీలించడంతో పాటు కొలతలు సక్రమంగా కొలవాలన్నారు. ఇతర పనులు చేసుకుంటూ ఉపాధి పనుల్లో హాజరు కనిపిస్తే ఫీల్డ్ అసిస్టెంట్ వేతనం పొందిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని ఆమె ఇఒపిఆర్‌డితో కలిసి పరిశీలించారు.

అన్నదానానికి వితరణ

భోగాపురం : మండలంలోని చిన్న కొండ్రాజుపాలెం పంచాయతీ చోడిపిల్లిపేట గ్రామంలో పైడితల్లి అమ్మవారు, నేలమ్మా తల్లి ఆలయాలు ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ప్రతిష్ఠ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు, భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ పాల్గొని అన్నదాన కార్యక్రమానికి రూ. 7వేలు వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల సీనియర్ నాయకులు నీలపు అప్పలరామి రెడ్డి, పార్లమెంట్ మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి ఎల్లాజి, భోగాపురం మండల ఉపాధ్యక్షులు కోలా రామసూరి, క్లస్టర్ ఇంచార్జి పిడుగు తోటరావు, భోగాపురం తెలుగు యువత అధ్యక్షులు సరగడ తోగులురెడ్డి, ముంజేరు ఎంపిటిసి పిడుగు వెంకట సత్యం, ముక్కాం ఎంపిటిసి గానగల్ల బాబాజీ, యువ నాయకులు బడి ఎర్రయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

9న జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ ఎంపికలు

శృంగవరపుకోట : మండలంలోని తెన్నుబొడ్డవర డాక్టర్ వరలక్ష్మి ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్‌లో ఈనెల 9న జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 బాస్కెట్ బాల్ బాలురు, బాలికల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఈ ఎంపిక పోటీల ఆర్గనైజింగ్ కార్యదర్శి, ధర్మవరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు మంగళవారం తెలిపారు. ఈ పోటీలు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎల్.వి.రమణ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు.

సమాచారమివ్వడం మీ బాధ్యత కాదా?

- రిపోర్టర్స్ అంటే అంత చులకనా?
- సిబ్బందిపై మండిపడ్డ జిల్లా పరిషత్తు చైర్మన్

ప్రజాశక్తి- మెరక ముడిదాం

జిల్లా పరిషత్ చైర్మన్ మండలానికి వస్తున్నారంటే మండల రిపోర్టర్స్‌కు సమాచారం ఇవ్వాలన్న కనీసం ఇంకిత జ్ఞానం లేక పోతే ఎలా? అది రిపోర్టర్స్ మంచి తనం అనుకోవాలా? లేదా మీ నిర్లక్ష్యం అనుకోవాలా? అని జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధికారులపై మండిపడ్డారు. మంగళవారం మండలంలోని మెరక ముడిదాం, గర్భాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి సమావేశం మెరకముడిదాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సమావేశానికి సంబంధించి ఎటువంటి సమాచారాన్నీ మండల విలేకర్లకు ఇవ్వకపోవడంపై ఆయన ఆగ్రహించారు. మండలంలో వున్న ముఖ్యమైన నాయకులకు కూడా సమాచారం ఇవ్వలేదన్న విషయమై పిహెచ్‌సి అధికారుల పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పనులు మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిహెచ్‌సిలు రెండు మండలాల్లో వున్న ప్రజలకు అందుబాటులో వుండాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైద్యాధికారులు, మండల నాయకులు ఎంపిపి తాడ్డి కృష్ణవేణి, ఎస్‌వి రమణరాజు, తాడ్డి వేణుగోపాల రావు, కోట్ల వెంకటరావు, కెఎస్ఆర్కే ప్రసాద్, పిహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జెడ్‌పి చైర్మన్ శ్రీనివాసరావు

పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు

నెల్లిమర్ల : పార్టీలకతీతంగా వైసిపి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ పి.సురేష్‌బాబు అన్నారు. మంగళ వారం ఆయన మొయిదలో తన స్వగృహంలో విలేకర్లతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పార్టీలు, కుల మతాలకతీతంగా అన్ని పథకాలు అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా విదేశీ విద్యా కానుక పార్టీల కతీతంగా అమలు చేస్తుందని, ఇటువంటి పథకాలు గతంలో ఏ ప్రభుత్వం కూడా అమలు చేయలేదన్నారు. లోకేష్ పాదయాత్ర వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగేదేమీ లేదని, చంద్ర బాబు, లోకేష్ పాదయాత్ర ప్రారంభం నుంచి అపశ్రుతులు జరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రజా సమస్యలు గుర్తించి వాటిని ఇప్పుడు పరిష్కరిస్తున్నారన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి - బొబ్బిలిరూరల్

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం పక్కి పిహెచ్‌సి వద్ద ఆశాలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకర్రావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఆశా కార్యకర్తలు ఎన్నో రకాల వైద్య పరమైన సేవలు అందిస్తున్నారన్నారు. అయినప్పటికీ కనీస వేతనానికి నోచుకోలేదన్నారు. వీరి సమస్యలు పరిస్కారానికి మార్చిలో చలో విజయవాడ, ఏప్రిల్ 5నచలో ఢిల్లీ కార్యక్రమాలు విజయవంతం చేయాలన్నారు. వారికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, డిమాండ్స్‌తో పై రెండు కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు నారాయణమ్మ, ఎల్లమ్మ, పద్మ, సునీత ఆశాలు పాల్గొన్నారు.

నెల్లిమర్ల: మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్

నెల్లిమర్ల: ఆశా వర్కర్లు సమస్యల పరిష్కారానికి మార్చి నెలలో జరగనున్న ఛలో విజయవాడ, ఏప్రిల్ 5నఛలో ఢిల్లీ పోరాటంలో పాల్గొనాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సురేష్ పిలుపు నిచ్చారు. మంగళవారం సతివాడ, జరజాపుపేట గ్రామాల్లో ఆశా కార్య కర్తలతో సురేష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, తదితర డిమాండ్స్ తో పెద్ద ఎత్తున జరిగే పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కిల్లంపల్లి రామారావు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు అప్పలనారాయణ, అప్పయమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

మిగిలిన ధాన్యాన్ని కొంటాం : డిప్యూటీ కలెక్టర్

బొబ్బిలిరూరల్ : మండలంలో రైతుల వద్ద ఇంకా నిల్వ ఉన్న ధాన్యాన్ని కొంటామని విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ నారాధముని రైతులకు తెలిపారు. మంగళవారం దిబ్బగుడ్డి వలస, చింతాడ, నారసింహుని పేట తదితర గ్రామాలలో పర్యటించి రైతుల కళ్లాల వద్ద ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో లక్ష్యం పూర్తి అయి ఇంకా మిగిలిన ధాన్యాన్ని పరిశీలించడానికి వచ్చినట్లు తెలిపారు. మండలంలో 29 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తయిందని ఇంకా రైతుల వద్ద మిగిలిన ధాన్యం పరిశీలించి కొనుగోలు చేస్తామన్నారు. ఆయనతో పాటు ఇంచార్జ్ సిఎస్‌డిటి సాయి కుమార్, ఆయా ఆర్‌బికెల వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరించాలి

విజయనగరం టౌన్: ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని జనసేన నాయకుడు గురాన అయ్యలు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదన్నారు. పండించిన పంటను అమ్ముకోలేక రైతులు నరకం అనుభవిస్తున్నారన్నారు. రైతుల పక్షాన జనసేన పోరాటం చేస్తుందని, సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు.

విజయనగరం కోట : జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేయటం దారుణమని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. మంగళవారం విజయనగరం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు పూర్తిగా చేయకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రైతులు పండించిన ప్రతి గింజను కొంటామని ప్రభుత్వం ప్రకటనలివ్వడం తప్పా ఆచరణ మాత్రం శూన్యమన్నారు.

పట్టువర్ధనంలో ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి వంగర. మండలంలోని పటువర్ధనం నిర్వాసిత గ్రామంలో చీపురుపల్లి ఆర్‌డిఒ మండ అప్పారావుతోపాటు వివిధ శాఖల అధికారులు కమిటీ మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఈ గ్రామం గొర్లె శ్రీరాములు నాయుడు మడ్డువలస ప్రాజెక్టు నిర్వాసిత గ్రామం కావడంతో భూములను అక్కడ ప్రజలు మడ్డువలస ప్రాజెక్టుకు అంకితం చేశారు. అయితే వీరికి పునరావాసం కల్పించకపోవడంతో అక్కడ ప్రజలు గ్రామంలోని నివసిస్తూ ఉన్నారు. మౌలిక సదుపాయాలు పూర్తిగా లేకపోవడంతో సుమారుగా 14 ఏళ్లుగా ఇబ్బందులు పడుతూ అక్కడే ఉంటున్నారు. అయితే మడ్డువలస ప్రాజెక్టు నిర్వాసితుల పోరాట కమిటీ గౌరవ అధ్యక్షులు గ్రామానికి చెందిన నల్ల కాశీం నాయుడు పటువర్ధనం గ్రామానికి పునరావాసం కల్పిస్తారా లేక గ్రామంలో ఉండే హక్కు కల్పిస్తారా అనే విషయంపై ఇటీవల హైకోర్టుని ఆశ్రయించడంతోపాటు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని ఆదేశించడంతో పటువర్ధనం గ్రామంలో చీపురుపల్లి ఆర్డీవో తో పాటు వివిధ శాఖల అధికారుల కమిటీ మంగళవారం పర్యటించి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ప్రజలు మాట్లాడుతూ తమకు గ్రామంలో తాగునీరు, కాలువలు, రోడ్లు, ఇల్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తే గ్రామంలోనే ఉండిపోతామని చెప్పారు. ఆర్‌డిఒ మాట్లాడుతూ ఈ నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో తహశీల్దార్ డి. ఐజాక్, ఎంపిడిఒ వావిలపల్లి శ్రీనివాసరావు, ప్రాజెక్టు అధికారులు, సర్పంచ్ నల్ల సూర్యం, ఎంపిటిసి తెంటు కుమారి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

విజయనగరం కోట : విజయనగరం డిపో పరిధిలో గల ఎపిఎస్ఆర్‌టిసి అవుట్ సోర్సింగ్ డ్రైవర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ డిపో మేనేజర్ కె.శ్రీనివాస్‌కు మంగళవారం వినత పత్రం ఇచ్చారు. యూనియన్ ప్రతినిధులు ఏ జగన్మోహన్రావు, జెఎస్ఎన్ రాజు, సురేష్, జగదీష్, ధనుంజయ మాట్లాడుతూ రెగ్యులర్ డ్రైవర్ల సంఖ్యా తగ్గుతుందని, ఆ మేరకు అవుట్ సోర్సింగ్ హైర్ బస్ డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్నామని, అతి తక్కువ వేతనాలతో సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. తమ సమస్యలపై ప్రభుత్వం, అధికారులు దృష్టి సారించాలని, ముఖ్యంగా కిలోమీటర్లతో సంబంధం లేకుండా 8 గంటల డ్యూటీకి రూ.800 లు, రెస్టాపు, నైట్ అవుట్ డ్యూటీలకు రూ.1600 చెల్లించాలని కోరారు. ఏదైనా కారణంతో బస్సు ఆగిపోతే తిరిగి బస్సు రిపేర్ అయ్యేంతవరకు డ్రైవర్ బస్సు వద్దే ఉంటున్నాడని ఆర్‌టిసి యాజమాన్యం కిలోమీటర్ల ప్రాతిపదికన డబ్బులు చెల్లిస్తే డ్రైవర్లు నష్టపోతున్నారని అన్నారు. కార్గో సర్వీసులకు లోడింగ్ అన్‌లోడింగ్‌తో నిమిత్తం లేకుండా డబ్బులు చెల్లించాలని, బస్‌పాస్, ఐడెంటి కార్డు ఇవ్వాలని కోరారు.

సిపిఎస్ రద్దు చేయాలి : యుటిఎఫ్

జామి: ఎన్నికల హామీలో భాగంగా జగన్మోహన్ రెడ్డి చేసిన వాగ్దానం నెరవేర్చే విధంగా సిపిఎస్ రద్దు చేసి, ప్రభుత్వ బడుల విలీన కార్యక్రమాన్ని నిలుపుదల చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్రావు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని బాలాజీ జూనియర్, డిగ్రీ కాలేజీలో యూటీఎఫ్ 17వ మహా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ప్రతిఘటించాల్సిన అవశ్యకత ఏర్పడిందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజా పోరాటాలకు సంఘీభావం తెలపాలని కోరారు. అనంతరం జామి యుటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుని పలు తీర్మానాలు చేశారు.

అధ్యక్ష కార్యదర్శులుగా వెంకటనాయుడు, వాసుదేవరావు

నూతన కార్యవర్గంలో గౌరవాధ్యక్షులుగా ఎమ్.వెంకటనాయుడు, అధ్యక్షులుగా వి. వాసుదేవరావు, సహాధ్యక్షులు ఐవి రమణ, ఎమ్. రూపావతి, ప్రధాన కార్యదర్శి ఎమ్ తాతంనాయుడు, కోశాధికారిగా బి. శ్రీధర్, మరో పది మంది మండల కార్యదర్శులను ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిలర్లుగా కె. వెంకటరావు, విజయ కృష్ణ, జి.వెంకటరావు, వై శ్యామల, ఏ.రాము, ఆర్. దేముడుబాబు, ఎల్ రమేష్ నాయు డుని ఎన్నుకున్నారు.

నూతన అధ్యక్ష, కార్యదర్శులు

గృహసారథులు, కన్వీనర్లు సైనికుల్లా పనిచేయాలి

ప్రజాశక్తి - విజయనగరంటౌన్

ప్రజా సంక్షేమ పాలనను క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడంలో గ్రామ గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు సైనికుల్లా పనిచేయాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని సుజాత కన్వెన్షన్ హాల్లో వివిధ డివిజన్ల పార్టీ శ్రేణులు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ దేశం గర్వపడే విధంగా ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ప్రజల చెంతకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత వైసిపి శ్రేణులపై ఉందని అన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న అన్న నినాదంతో ముందుకు సాగుతూ అభివృద్ధి ఫలాలు అందుకుంటున్న లబ్ధిదారులకు జగనన్న ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలను వివరించాలని కోరారు. 2024లో గెలుపే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పాలనతో ఒకవైపు, నియోజకవర్గస్థాయిలో కోలగట్ల వీరభద్ర స్వామి చేస్తున్న అభివృద్ధి మరోవైపు మొత్తంగా ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో వైసిపి నగర అధ్యక్షులు ఆసపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్‌వి వి రాజేష్, జోనల్ ఇన్చార్జిలు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులే పార్టీకి రథసారధులని ఎమ్మెల్యే కడుబండ శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని ఆకుల డిపో ప్రాంగణంలో మండల జగనన్న సచివాలయ కన్వీనర్లు, గృహ సారధుల శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముందుగా నూతనంగా నియమితులైన గృహ సారథులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను నేరుగా వారి ఖాతాలలో జమ చేస్తున్నారన్నారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి వాలంటీర్ ద్వారా లబ్ధిదారులు ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలను అందజేయడం జరుగుతున్నదన్నారు. ఈనెల 11వ తారీకు నుండి పూర్తిగా ప్రజల్లోకి వెళ్లాలని ప్రజల్లోకి వెళ్లిన తర్వాత ఎటువంటి కార్యాచరణ చేపట్టాలో దానికి సంబంధించిన మెటీరియల్ రెండు మూడు రోజుల్లో ప్రతి ఒక్కరికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయ కుమార్, ఎంపిపి సండి సోమేశ్వరరావు, జెడ్‌పిటిసి ముమ్ములూరి వెంకటలక్ష్మీ, మండల వైసిపి అధ్యక్షులు పినిశెట్టి వెంకట రమణ, జిల్లా ఎస్‌టి కమిటీ చైర్మన్ కేతి వీరన్న, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపిపి ఇందుకూరి సుధరాజు, మేజర్ పంచాయతీ సర్పంచ్ గనివాడ సంతోషి కుమారి, వైస్ సర్పంచ్ కుమార్, టౌన్ పార్టీ అధ్యక్షుడు షేక్ రెహమాన్, ఏఎంసి డైరెక్టర్ పార్వతీ, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

పార్టీ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - కొత్తవలస

టిడిపి అభివృద్ధికి కృషి చేస్తానని నియోజకవర్గం నాయకులు గొంప కృష్ణ అన్నారు. మండలంలోని గొల్లపేట గ్రామం సమీపంలో గల మామిడి తోటలో మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు గొరపల్లి రాము అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాతయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గొంప కృష్ణ మాట్లాడుతూ పార్టీ టికెట్ ఎవరికిచ్చినా విజయం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జామి మండల పార్టీ అధ్యక్షులు లగుడు రవి కుమార్, టిడిపి నాయకులు ఏడువక రమణ వల్లపు ఈశ్వర్ రావు, పులిబంటి రాము, లంక శ్రీను, గుమ్మడి భారతి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- బొబ్బిలి

రాష్ట్రంలో ప్రతి ఇంటికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వాలంటీర్ల ద్వారా అందుతున్నాయని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మంగళ వారం పురపాలక సంఘం 3వ సచివాలయ పరిధిలో గల 6వ వార్డులో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. అనంతరం ఇంటిఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ పథకాలు అమలు తీరును ఆరా తీశారు. ప్రతీ గడపలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన ప్రభుత్వ సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా తమ దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, వైస్ చైర్మన్ గొలగాన రమాదేవి, బుడా ప్రతినిధి ఇంటి గోపాలరావు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తెంటు పార్వతి, పట్టణ జెసిఎస్ కన్వీనర్ రేజేటి ఈశ్వరావు, వార్డు ఇంచార్జ్ శంకా గౌరిపతి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, పట్టణ వైసిపి నాయకులు ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

కొత్తవలస : మండల సర్వసభ్య సమావేశం, స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం సాదాసీదాగా జరిగింది. ఎంపిడిఒ వై. పద్మజ ఆధ్వర్యంలో ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండల నీటి పారుదల శాఖ అధికారి వై.సన్యాసిరావు మాట్లాడుతూ జల జీవన్ మిషన్‌లో భాగంగా మండలానికి రూ.50.60 కోట్లు మంజూరైందన్నారు. జగనన్న కాలనీలలో గృహాల నిర్మాణం కోసం చేతి పంపులు, పవర్ పంపులు ఏర్పాటు చేశామన్నారు. గృహ నిర్మాణ శాఖ ఎస్‌కోట డివిజనల్ ఇంచార్జ్ డి. శ్రీనివాసన్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలను గడువు లోగా పూర్తి చేయాలన్నారు. పనులు ప్రారంభించని వారిని ప్రారంభించేలా చేయాలని సూచించారు. సభ్యులు కొంతమంది మాట్లాడుతూ తాము చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురి అవుతున్నామని కొత్తగా ఇచ్చిన పనులు డబ్బు లేకుండా ఎలా చేయగలమని ప్రశ్నించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ ప్రసాదరావు, కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, విద్యుత్ శాఖ ఏఈ అప్పారావు, మండలంలో గల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

జగన్ పాలన ఆదర్శం : ఎమ్మెల్యే

డెంకాడ : సిఎం జగన్మోహన్‌రెడ్డి పరిపాలన ఎంతో ఆదర్శమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపిపి బంటుపల్లి వాసుదేవరావు అధ్యక్షతన 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇన్ని సంక్షేమ పథకాలు పెట్టిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పుడే రాష్ట్రానికి దరిద్రం పట్టిందని, ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి ఆ దరిద్రాన్ని తొలగించి రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలన చేస్తున్నారని అన్నారు. పిల్లలు చదువు తల్లిదండ్రులకి భారం కాకూడదని వారి పూర్తి భాద్యత తీసుకొని, నాడు-నేడు, అమ్మఒడి వంటి పథకాలు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అందవరపు సూరిబాబు జెడ్‌పిటిసి బడ్డుకొండ లక్ష్మీ, ఏఎం.సి వైస్ చైర్మన్ చింతపల్లి రామూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు రొంగలి కనకసింహచలం, వైస్ ఎంపిపిలు పిన్నింటి తమ్మినాయుడు, కురాకుల అనిత, రాష్ట్ర డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ

గజపతినగరం : మండలంలోని కొత్తబగ్గాం, సాలిపేట, కొనిస, గంగచోళపెంట గ్రామాలలో ధాన్యం సేకరణను జోనల్ మేనేజర్ సుబ్బరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విఎఎలు రైతుల దగ్గర ధాన్యం 5,700 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి ఫోటోలతో యాప్‌లో నమోదు చేశామన్నారు. 1496 మెట్రిక్ టన్నులు ప్రొక్యూర్మెంట్ కాగా ఇంకా సుమారు 4వేల మెట్రిక్ టన్నులు ధాన్యం రైతుల వద్ద అందుబాటులో ఉందని ఆయనకు మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ధనలక్ష్మి వివరించారు.

ఆలయ నిర్మాణానికి సమావేశం

భోగాపురం : పోలిపల్లి గ్రామ దేవత పైడితల్లి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం కోసం ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో సర్పంచ్ కర్రోతు వెంకటరమణ అధ్యక్షతన మంగళవారం గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి దేవాదాయ శాఖ నుంచి రూ.50 లక్షల మంజూరు అయిందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం మార్చిలో జరగబోవు జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. పండగ లోపు ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. నూతన ఆలయ నిర్మాణం కోసం దేవాదాయ శాఖ అధికారులు తెచ్చిన మ్యాపును పరిశీలించారు. సమావేశంలో సచివాలయ కన్వీనర్ కర్రోతు శ్రీనివాసరావు, పతివాడ రామకృష్ణ, ఆలయ ఈవో ప్రసాద్, దేవాదాయ శాఖ జెఇ తమ్మినేని చందన, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గూడెంలో ఉచిత వైద్య శిబిరం

గుర్ల : మండలంలోని గూడెంలో మంగళవారం గ్రామ పెద్దలు ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం నెల్లిమర్ల మిమ్స్, విజయనగరం మెడికవర్ ఆసుపత్రి సయుక్తంగా నిర్వహించారు. సుమారు 200 మంది రోగులు వైద్యపరీక్షలు చేయించుకొన్నారు. అవసరమైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన కంటి రోగులకు ఉచితంగా ఆపరేషన్‌కు పంపించనున్నారు.

గిరిజనులకు పట్టాలివ్వాలి

ప్రజాశక్తి- మెంటాడ

మండలంలో లోతుగెడ్డ, ఆంధ్ర పంచాయతీల గిరిజనులు సాగుచేస్తున్న పోడు భూములకు పట్టాలివ్వాలని సచివాలయం వద్ద సిపిఎం పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి రాకోటి రాములు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేపట్టారు. గత పాతికేళ్లుగా చోడి, గంటిలు, మొక్కజొన్న, ఉలవలు, పత్తి ఇతరత్రా పంటలను పోడు వ్యవసాయం ద్వారా సాగు చేసుకుంటూ వంద కుటుంబాలు జీవనం సాగిస్తున్నామని, అధికారులు చొరవ తీసుకుని నిరుపేదలైన గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పట్టాలు కోసం సచివాలయం విఆర్ఒకు దరఖాస్తు చేసుకున్నారు. పట్టాలు ఇవ్వని పక్షంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొటారి బుదరయ్య, మజ్జి గంగయ్య, సీతయ్య, వంతి కళావతి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
I.P. 17/2022

Between:
Pudi Raju Naidu ...Petitioner
And:

NOTICE TO RESPONDENT NO.1 TO RESPONDENT No.14

Hearing date: 10-02-2023.

1. Poturi Narayanamma, W/o Lakshmanarao, Door No.350, YSR Nagar, Konda Karakam Road, Vizianagaram.
2. Yamavarapu Usha, W/o Late Appala Raju, door No. 419, YSR Nagar, Konda Karakam Road, Vizianagaram.
3. Malliboyina gangamma w/o late Venkateshwar Rao door no: 3066 YSR nagar Near kondakarakam road vizianagaram.
4. Kanakala satyanarayana, nagavamshapu veedhi, jarjapu veedhi, vizianagaram.
5. Patnala vasantha w/o prabhakar door no: 524 YSR nagar, near kondakarakam road, vizianagaram.
6. Jhude deepthi w/o jhude nagaraju door no: 518, YSR nagar,near kondakarakam road vizianagaram.
7. Kanakala laxmi w/o laxmi narayana, door no 526, Ysr nagar near kondakarakam road vizianagaram.
8. Thirubilli sreenu s/o late veera raju dhai puram village s.kota mandal vizianagaram.
9. Mylapalli chinnatalli w/o sathibabu dor no 525 ysr nagar kondakarakam road vizianagaram.
10. Ramesvarapu laxmi w/o raju door no 508 YSR nagar near kondakarakam road vizianagaram.
11. Munjeti santhosh, kondakindam village Bondapalli mandal vizianagaram.
12. Yamala varalaxmi w/o anand, door no 550 ysr nagar near kondakarakam road vizianagaram.
13. Kottu narayanamma, door no 626 ysr nagar near kondakarakam road vizianagaram.
14. Thadi shivashankar, sunkariveedhi vizianagaram.

ఇందు మూలముగా పైన తెలిపిన ప్రతివాదులందరికి తెలియజేయునది ఏమనగా పూడి రాజునాయుడు, S/o రామ్మూర్తి, వైఎస్ఆర్ నగర్, కొండకరకాం రోడ్ దగ్గర, విజయనగరం పైన తెలిపిన ప్రతివాదుల నుండి రక్షణకల్పించమని శ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయనగరంలో I.P.No.17/2022 పిటిషను దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు వున్న యెడల స్వయముగాగాని లేదా వకీలుగారి ద్వారా గాని **తే 10-02-2023దిన ఉదయం గం॥10-30ని॥** పైన తెలిపిన కోర్టులో హాజరు కావలెనని, లేని పక్షంలో శ్రీకోర్టువారు పరోక్షంగా తీర్మానించడమగునని ఈపత్రిక ప్రకటన ద్వారా నోటీసుగా తెలియజేయుచున్నాము.

G.V.S.V Prasad Rao
Advocate, Sanjeev Nagar Colony
Near Collector Office, VIZIANAGARAM
Mobile No. 9701815290